క్లుప్తంగా

డీఐజీని కలసిన మధుమతిరెడ్డి



డీఐజీ అమ్మిరెడ్డిని కలిసిన మధుమతిరెడ్డి, జ్యోత్స్న

హిందూపురం అర్బన్: వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి, దివంగత నాయకుడు రామకృష్ణారెడ్డి సతీమణి జ్యోత్స్న మంగళవారం డీఐజీ అమ్మిరెడ్డిని అనంతపురంలోని డీఐజీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. చౌళూరు రామకృష్ణారెడ్డి హత్య కేసుపై వారు చర్చించినట్లు తెలిసింది. ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తి సామాజిక మాధ్యమాల ద్వారా బెదిరింపులకు దిగుతున్నారని, తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరినట్లు సమాచారం.

రెడ్డి జేఏసీ అధ్యక్షుడికి సన్మానం

హిందూపురం: రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన సడ్లపల్లి వెంకటేష్‌రెడ్డిని మంగళవారం హిందూపురం వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో సన్మానించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డితో పాటు నాయకులు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో వెంకటేష్‌రెడ్డి సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాయకులు కొటిపి హనుమంతరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసులు, మండల కన్వీనర్లు నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యవర్గం

పెనుకొండ: ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలు మంగళవారం పట్టణంలో నిర్వహించారు. ఇందులో భాగంగానే పెనుకొండ తాలూకా అధ్యక్షుడిగా అబ్దుల్‌ఖాదర్, కార్యదర్శిగా జగదీష్‌బాబు, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్, సాధిక్, రంజిత్‌కుమార్, మహమ్మద్‌గౌస్, జగన్నాథ్, కోశాధికారిగా ఆయూబ్‌ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నరసింహమూర్తి, జాయింట్ సెక్రటరీగా సల్మాన్, బేబీరాణి, నరేష్ ఎన్నికయ్యారు.

పనులు వేగవంతం కావాలి

హిందూపురం: హిందూపురం మున్సిపాల్టీలో సాగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ కాంట్రాక్టర్లకు సూచించారు. డీఎల్ రోడ్డు, రైల్వే ఫీడర్ చానల్ రోడ్డులో సాగుతున్న విస్తరణ పనులు, డ్రైనేజీల నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు వద్ద ఆక్రమణలు తొలగించి కొత్తగా బర్డర్ పైపింగ్‌తో పాటు రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

జేడీఎస్ నుంచి శ్రీనివాస్ బహిష్కరణ



పావగడ: స్థానిక జేడీఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నేసే శ్రీనివాస్‌ను ఆ పార్టీ నుంచి బహిష్కరించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో ఆ పార్టీ తాలూకా అధ్యక్షుడు ఎస్‌ఏ ఈరణ్ణ తెలిపారు.


సబ్సిడీతో ఉలవ విత్తనాలు



విత్తనాలు పంపిణీ చేస్తున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి

గోరంట్ల: ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో అందిస్తున్న ఉలవ విత్తనాలను మంగళవారం మందలపల్లి రైతు భరోసా కేంద్రాములో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అవుటాల రమణారెడ్డి వ్యవసాయ అధికారులతో కలసి ప్రారంభించారు. రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు పాలే జయరాంనాయక్, ఏట మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీర ఓబమ్మదేవికి గంగ పూజ



వీర ఓబమ్మదేవికు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పావగడ: తాలూకాలోని నాగలమడక గ్రామం పినాకిని నది సమీపంలోని మొసలి మడుగు ప్రాంతంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని వీర ఓబమ్మ దేవి, అక్కమ్మ గార్లు, నరసింహస్వామి కి ఘనంగా గంగ పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

సోదర ప్రేమకు ప్రతీక రాఖీ



చిన్నారుల కోసం ఆకర్షణీయంగా తయారు చేసిన రాఖీలు



ముత్యాలతో కూడిన రాఖీ

హిందూపురం: అమ్మలో సగం.. నాన్నలో సగం కలిస్తే అన్న.. అమ్మలోని ఆప్యాయత.. నాన్నలోని బాధ్యత కలగలిసిన అనురాగానికి నిలువెత్తు ప్రతి రూపం అక్క. అంతులేని ప్రేమకు చిరునామా అన్నా చెల్లెళ్ల బంధం. అక్కా తమ్ముడు, అన్నా చెల్లెలు అనుబంధానికి అందమైన నిర్వచనమే రక్షా బంధన్.

విభిన్న రూపాల్లో రాఖీలు

సోదర ప్రేమ ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను పురస్కరించుకుని మార్కెట్లో వివిధ ఆకృత్తులతో విభిన్న రూపాల్లో రంగు రంగుల రాఖీల విక్రయాలు జోరందుకున్నాయి. పట్టణంలోని చిన్నమార్కెట్, గాంధీసర్కిల్ , మేళాపురం ప్రాంతాల్లో రాఖీల విక్రయాల కోసం ప్రత్యేక దుకాణలు వెలిశాయి. కౌంటర్లు ఏర్పాటు చేసి రాఖీల అమ్మకాలు చేస్తున్నారు. యువతులు, మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఆకర్షణీయమైన రాఖీలను కొనుగోలు చేస్తున్నారు.



నెమలి పింఛమల్లే రూపు దిద్దుకున్న రాఖీ



పూసలతో ఉన్న రాఖీలు



రాముడి చిత్రాలతో కూడిన రాఖీలు



రాఖీలను కొనుగోలు చేస్తున్న యువతులు

దీపిక దంపతులకు సన్మానం



సమన్వయకర్త దీపిక, వేణురెడ్డిని సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

హిందూపురం: ముస్లిం నాయకులు, కౌన్సిలర్ ఆసీఫ్‌వుల్లా ఆధ్వర్యంలో ముస్లిం, మైనార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్. దీపిక, వేణురెడ్డిలను కలిసి శాలువలు, పుష్పగుచ్ఛాలతో అభినందంచారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి అన్ని విధాలా కృషిచేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తంరెడ్డి, నాయకులు ఆయూబ్, ఆరీఫ్, రఫీక్, సలాం, సాధిక్, తాసిఫ్, బాబా, ఇలియాజ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పాలక మండలి గడువు

మడకశిర: మడకశిర వ్యవసాయ మార్కెట్ యార్డు పాలక మండలి గడువు ముగిసింది. ఈనెల 12న పాలక మండలి గడువు ముగిసినట్లు మార్కెట్‌యార్డు అధికారులు తెలిపారు. గుడిబండ మండలం కరికెరకు చెందిన జయరామప్పను మార్కెట్ యార్డు అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత పాలక మండలి గడువు ముగియడంతో కొత్త పాలక మండలిని నియమించడానికి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. పాత కమిటీనే మళ్లీ కొనసాగించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

ఏపీఆర్ఎస్‌కు క్రీడా ప్రతిభా పురస్కార్ అవార్డు



పరిగి: కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న పీఈటీ షభానా

పరిగి: మండలంలోని కొడిగెనహళ్లి ఏపీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల 2023 క్రీడా ప్రతిభా పురస్కారాన్ని అందుకుంది. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా ప్రిన్సిపాల్ ఎన్వీ మురళీధర్‌బాబు, పీఈటీలు షభానా, రాఘవేంద్ర అవార్డు అందుకున్నారు. అనంతరం కొడిగెనహళ్లిలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.

హిందూపురంటౌన్: పట్టణంలోని మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల (ఎంజీఎం)కు జిల్లా స్థాయి క్రీడా పురస్కారం లభించింది. కలెక్టరేట్‌లో కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా పురస్కారాన్ని ఆ పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం రమణ, పీడీలు లోక్‌నాథ్, విలియమ్స్‌లు అందుకున్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే శంకరనారాయణ

పరిగి: మండలంలోని ఎర్రగుంట పంచాయతీ పరిధిలోని టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం పెనుకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలదేవరపల్లికి చెందిన బి లక్ష్మణ్ణ, యు హరీష్‌కుమార్, ఎర్రగుంటకు చెందిన పి లక్ష్మీనారాయణ స్థానిక సర్పంచ్ బాలకృష్ణ సమక్షంలో ఎమ్మెల్యే శంకరనారాయణ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పార్టీలో పనిచేసినా గుర్తింపు లేదని, సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలు నచ్చే పార్టీలో చేరినట్లు చెప్పారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

గోరంట్ల: మండలంలోని వానవోలు తండా పంచాయతీ పరిధిలోని ముత్తరాయినితండా, గుంటిపల్లి తండా, వానవోలు తండా గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే శంకరనారాయణ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రఘునాథ గుప్తా తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే శంకరనారాయణ



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

గోరంట్ల: పేదల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ తెలిపారు. మండలంలోని రెడ్డిచెరువుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తమ్మినాయునిపల్లి, కాలేకుంటపల్లి, గుత్తివారిపల్లి గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే శంకరనారాయణ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరిస్తూనే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు 600లకు పైగా ఆచారణ సాధ్యంకాని హామీలను ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేశారన్నారు. మరోసారి ప్రజలను మోసం చేయడానికి చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పచ్చమీడియా సాయంతో కుయుక్తులు పన్ని ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేయిస్తున్నారని విమర్శించారు. దేశంలో ఏరాజకీయ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోని సంపూర్ణంగా అమలు చేసిన దాఖలలు లేవన్నారు. అయితే ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల హామీల్లో ఇప్పటికే 99 శాతం నెరవేర్చి చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని స్పష్టం చేశారు. అనంతరం గుత్తివారిపల్లిలో రూ.7 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ బాషా, సర్పంచ్ వినోద్, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు పద్మనాభరెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, వెంకటేశ్, మైలారప్ప, ఎంపీడీఓ రఘునాథగుప్తా తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

గుడిబండ: మండల పరిధిలోని జంబులబండ సమీపంలో కారులో తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ భార్గవరెడ్డి తెలిపారు. శివకుమార్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని 1056 మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితునిపై కేసు నమోదు చేసి కారును సీజ్ చేశామన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



లేపాక్షి: బహుమతులను అందుకుంటున్న క్రీడాకారులు

లేపాక్షి: స్థానిక మహాత్మాజ్యోతిభా పూలే ఏపీ గురుకుల పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం రగ్బీ పోటీలను నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రగ్బి సంఘం అధ్యక్షులు ప్రవీణ్‌రెడ్డి, కార్యదర్శి యాసిన్‌మాలిక్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో 20 జట్లు పాల్గొన్నాయని ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. బాలుర విభాగంలో లేపాక్షి గురుకుల పాఠశాల విన్నర్, బాలికల విభాగంలో హిందూపురం పట్టణంలోని బాలయోగి గురుకుల పాఠశాల విజేతలుగా నిలిచాయన్నారు.

పరిగి: చిన్నప్పటి నుండే ప్రతి విద్యార్థి క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని వక్తలు తెలిపారు. ప్రపంచ క్రీడాదినోత్సవాన్ని పరిగి, ధనాపురం, మోదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ధనాపురం, మోదా, పరిగి పీడీలు మహేష్‌దీపక్, వినోద్ తదితరులను ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.

అమ్మ భాషకు వందనం



పెనుకొండ: మాతృభాషా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



పరిగి: ధనాపురంలో బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం



రొళ్ల : రత్నగిరి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో తెలుగు అక్షర మాలతో విద్యార్థులు

సాక్షిబృందం: హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే ఆయా పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. తెలుగు భాష గొప్పతనాన్ని వక్తలు విద్యార్థులకు అర్థమయ్యే వివరించారు. తెలుగుదనం ఉట్టిపడేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. తెలుగు ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ ఆయా పాఠశాలల్లో వారిని ఘనంగా సన్మానించారు.



అగళి: ఆదర్శ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థినుల ప్రదర్శన



పెనుకొండ: గుట్టూరులో విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం



హిందూపురం: బాలికల జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మురళీమోహన్

ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ ఫలితాలు

హిందూపురం టౌన్: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన డిగ్రీ మూడో సంవత్సరం ఫలితాల్లో స్థానిక ఎస్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రగతి తెలిపారు. బీఎస్సీలో 82 శాతం , బీకాంలో 94 శాతం, బీఏలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. జువాలజీ, బోటనీ, ఉర్దూ సబ్జెక్టుల్లో 100 శాతం ఉత్తీర్ణత, గణితం, కంప్యూటర్ సైన్స్‌లో 95 శాతం, కెమిస్ట్రీలో 96 శాతం, మొత్తంగా 87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు.

బాల్య వివాహం చేస్తే చట్టరీత్యా చర్యలు

హిందూపురం టౌన్: బాల్య వివాహలు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఐసీడీఎస్ సీడీపీఓ రెడ్డి రమణమ్మ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని శాంతినగర్‌లో గాజుల వీధిలో ఓ మైనర్ బాలికకు వివాహం చేయడం కోసం నిశ్చితార్థం చేసి త్వరలో వివాహం చేయడానికి సిద్ధం అవుతున్న విషయం తెలుసుకున్న సీడీపీఓ రెడ్డి రమణమ్మ అక్కడి చేరుకుని ఆరా తీశారు. చివరకు మైనార్టీ తీరే వరకు వివాహం చేయమని కుటుంబ సభ్యులతో సంతకాలు తీసుకున్నారు.

సంక్షిప్త సమాచారం

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

పరిగి: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ సరస్వతి తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక సచివాలయ 1, 2 ఉద్యోగులు, వలంటీర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు, సలహాలిచ్చారు.

కొబ్బరితోట పెంపకంపై అవగాహన

అమరాపురం: కొబ్బరి తోట పెంపకం ద్వారా అనేక ప్రయోజనాలతో పాటు అధిక ఆదాయం పొందవచ్చని ఏపీ కొబ్బరి బోర్డు డీడీ కుమార్‌వేలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయాధి కార్యాలయంలో మడకశిర ఆర్మానెట్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. డీడీ.కుమార్‌వేలు, సీడ్ అధికారి కిరణ్‌కుమార్, జిల్లా హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్ తదితరులు మాట్లాడారు.

నిత్యావసరాలు సక్రమంగా పంపిణీ చేయండి

పరిగి: ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు అందిస్తున్న నిత్యావసర సరుకులు ఒకటో తేదీ నుంచి ప్రారంభించాలని సీఎస్‌డీటీ పోతన్న ఎండీయూ ఆపరేటర్లకు సూచించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం ఎండీయూ ఆపరేటర్ల, ఎఫ్‌పీ షాపు డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు.

డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్

హిందూపురం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న 2.0 విధానాన్ని నిరసిస్తూ బుధ, గురువారాల్లో పెన్‌డౌన్ చేస్తున్నట్లు డాక్యుమెంట్ రైటర్స్ అండ్ అసిస్టెంట్స్ సంఘం నాయకులు తెలిపారు. పెన్‌డౌన్‌కు కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరారు.

పిల్లలందరూ బడుల్లో ఉండాలి

గుడిబండ: బడిమానేసిన పిల్లలందరూ తిరిగి పాఠశాలల్లో ఉండేలా చూసే బాధ్యత ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్పీలదేనని ఎంపీడీఓ రామారావు, ఎంఈఓ రవిచంద్రకుమార్ సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్పీలతో సమావేశం నిర్వహించారు.

సర్వేను వేగవంతం చేయండి

రొళ్ల: 'ఎడ్యుకేషన్ గ్రాస్ ఎన్‌రోల్మెంట్ రేషియో' సర్వేలో భాగంగా పదో తరగతి వరకు చదివి బడి బయట ఉన్న విద్యార్థుల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీడీఓ ఆజాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంఈఓ-2 శ్రీధర్‌తో కలిసి సచివాలయాల ఎడ్యుకేషన్ వెల్‌ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్పీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రారంభమైన ఆరాధనోత్సవాలు

పెనుకొండ: పట్టణంలోని రాఘవేంద్రస్వామి మఠంలో మంగళవారం రాఘవేంద్రస్వామి 352వ ఆరాధనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సెప్టెంబర్ 2వ తేదీ వరకూ ఉత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.